అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్స్, న్యూస్ ఎడిటర్స్, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 304 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 14 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# వరద బాధితులకు అండగా ప్రభుత్వం

- ప్రతి బాధితుడికి సాయం అందేలా చర్యలు
- ఎన్యుమరేషన్ పై మంత్రులు, అధికారులతో సమీక్ష
- జాబితా రూపొందించాలని సిఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ):

భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై సిఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్య మంత్రి.....ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగా లని...నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని..పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సిఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే....17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సిఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు..మొదటి ఎ÷-లోర్ లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఎలోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యుమరేషన్ పక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయం పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ. 2,13,456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచానా వేస్తోంది. ఇందులో ఇప్పటి వరకు 84,505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం అందిచనున్నారు. ఎన్యుమరేషన్ లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సిఎంకు వివరించారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి. నారాయణ, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డుల కోసం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూపు

### - పనిచేయని ఈ.హెచ్.ఎస్ వెబ్ సైట్

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే హెల్త్ కార్డుల కొరకు కొన్ని నెలల నుంచి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వయస్సు 50 దాటిన వారు ఆరోగ్య సమస్యలకు వైద్యం చేయించుకోవాలంటే హెల్త్ కార్డు ఉండాలి. ఇటీవల రిటైర్డ్ అయిన ఉద్యోగులు హెల్త్ కార్డు కోసం మరలా ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాల్సి ఉంది. అయితే హెల్త్ కార్డు నమోదు చేసే సర్వర్ (ఈ .హెచ్.ఎస్ )పనిచేయకపోవడంతో పాటు టోల్ ఫ్రీ నెంబర్ కూడా పని చేయటం లేదు.కనీసం ఎప్పటి నుంచి పని చేస్తుందో అనే విషయం తెలియటం లేదు. ఈ కారణంగా రిటైర్డ్ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కంటి ఆపరేషన్ చేయించుకోవాలన్న, వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు కోసం ఆసుపత్రికి వెళ్ళటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగులు కోరుతున్నారు.




## ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

### - వేగవంతంగా అమలుచేయండి : సిఎస్



2

## వరదల్లో 33 వేల ఇళ్లు, 36 వేల ద్విచక్రవాహనాలు ధ్వంసం

### - మంత్రి నారాయణ వెల్లడి



2

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు

### - బోండాతో కలసి మంత్రి గొట్టిపాటి పంపిణీ

**అక్షర విజేత, విజయవాడ**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు తో కలిసి విజయవాడలోని సింగ్ నగర్ లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కుమారుడు విఘ్నేశ్ రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు

2



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## వరదల్లో 33 వేల ఇళ్లు, 36 వేల
# ద్విచక్రవాహనాలు ధ్వంసం

**అక్షర విజేత, విజయవాడ**
మూడు డివిజన్ల పరిధిలోని 10 వీధుల్లో ఇంకా వరద నీరు ఉందని మంత్రి నారాయణ తెలిపారు. వరదల వల్ల 33 వేల ఇళ్లు, 36 వేల ద్విచక్రవాహనాలు పాడయ్యాయని చెప్పారు. వరద బాధితుల సహాయం కోసం బ్యాంకర్లు, బీమా కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు, మంత్రులు భేటీ అయ్యారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. పాడైన ఇళ్లు, వాహనాలకు సంబంధించి శనివారం ఉదయానికి డేటా సేకరణ పూర్తవతుందున్నారు. డేటా పూర్తిగా వచ్చాక దేనికెంత ఇవ్వాలనేది నిర్ణయిస్తామని చెప్పారు. వాణిజ్య దుకాణాలకు జరిగిన నష్టంపై శనివారం సాయంత్రానికి వివరాలు అందుతాయన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు

విజయవాడను ముంచెత్తాయి. ఇంత విపత్తు సంభవించినప్పటికీ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సమర్ధవంతంగా ఎదుర్కొన్నాము. సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్ లో ఉంటూ... మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అంచనాలు పూర్తి కాగానే పరిహారం అందిస్తామని అన్నారు. వరద బాధితులకు సాయంగా కందుల విష్ణుశ్ రెడ్డి నిత్యవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.

## గ్రంధి షణ్ముఖ్ ను అభినందించిన జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి...



**అక్షరవిజేత,భీమవరం:**
గురువారం జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ఛాంబరులో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కి, ప్రభుత్వ మాజీ విఫ్, మాజీ శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మనుమడు గ్రంధి షణ్ముఖ్ విజయవాడ ముంపు బాధిత ప్రజలను ఆదుకోవడానికి తనవంతుగా రూ 20,850 చెక్కును అందచేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో విజయ వాడలో కొన్ని డివిజన్లు అతలాకు తలమై ఆ ప్రాంత ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని, వారిని ఆదుకోవడానికి తాము సైతం అంటూ చిన్నారులు కూడా ముందుకు రావడం అందరికీ స్ఫూర్తిదాయమన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యా సంస్థలు ముందుకు వచ్చి దాతృత్వంతో విజయవాడ ముంపు బాధితులను ఆదుకుంటున్నారన్నారు. రెండవ తరగతి చదువుతున్న గ్రంధి షణ్ముఖ్ తన వంతు సాయంగా బంధువులు నుండి, తన పాకెట్ మని దాతృతంగా ఇవ్వడం సంతోషకరమని, ఈ సందర్భంగా చిన్నారి గ్రంధి షణ్ముఖ్‌ను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అభినందించి,ఆశీర్వదించారు

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేసిన నర్సులు




**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 115 ను తక్షణమే రద్దు చేయాలని శుక్రవారం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికలో విధులు నిర్వహిస్తున్న నర్సులను తక్షణమే రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నర్సులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

**అక్షర విజేత, అమరావతి,**
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద ఆర్థికేతర మరియు స్వల్ప కాలంలో పరిష్కరించ గలిగిన అంశాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెంటనే ఆయాశాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో వైద్య,ఆరోగ్య, హోం,జిఏడి,న్యాయ,దేవాదాయ ధర్మాదాయ,ప్రణాళిక, ఎక్సైజ్,జల వనరులు,మైన్స్ అండ్ జియాలజీ,ఇంధన,వ్యవసాయ,సహకార,పశుసంవర్ధక, మత్స్య,గ్రామ,వార్డు సచివాలయ, సాంఘిక, బిసి,మైనార్టీ,ఇబిసి సంక్షేమం,చేనేత జౌళి శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు,ముఖ్యంగా 100 రోజుల్లో పరిష్కరించ గలిగే ఆర్థికేతర పరమైన అంశాలకు సంబంధించి సమీక్షించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న మరియు ఆర్థికేతర అంశాలకు చెందిన వివిధ ప్రజా సమస్యలు లేదా ఇతర అంశాలను 100 రోజుల్లోగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం శాఖల వారీగా 100 రోజుల్లో పరిష్కరించ దగ్గ ప్రాధాన్యతాంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఈసమావేశానికి వర్చువల్ గా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి. కృష్ణ బాబు,హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్,దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్య నారాయణ పాల్గొన్నారు. అదే విధంగా సమావేశంలో దేవాదాయశాఖ కార్యదర్శి ఎస్.సత్య నారాయణ,న్యాయ శాఖ కార్యదర్శి సునీత,జిఏడి అదనపు కార్యదర్శి ఎన్.శ్రీనివాస రావు,ఇంకా ప్రణాళిక,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లైబ్రరీ అసిస్టెంట్ ఎన్నపు పద్మజ.కు.ఘన సన్మానం



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం శ్రీబొల్లిన గంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యర్నగూడెం నందు లైబ్రరీ అసిస్టెంట్ గా పని చేసి ఇటీవల పదవీ విరమణ పొందిన యన్నపు పద్మజ పదవీ విరమణ చేసి ఉన్నారు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో వారికి శుక్రవారం సన్మాన సత్కార సభ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు వి చంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్య కమిటీ కమిటీ చైర్మన్ బొంత సోమరాజు మరియు మండల విద్యాశాఖ అధికారి తిరుమల దాసు మరియు అప్పారావు , రామన్నపాలెం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు. పేరం రవీంద్రనాథ్ , ఈ వరలక్ష్మి హెచ్ఎం జడ్పిహెచ్ఎస్ పల్లంట్ల,మొదలవారు పాల్గొన్నారు మండలంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారు ఎంతోమంది పద్మజ శిష్యులు కావడం గమనార్హం. ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది అందరూ కూడా కార్యక్రమం లో పాల్గొని ఆమెను ఘనంగా సత్కరించారు.

## సీఎం సహాయ నిధికి
# పాయకరావుపేట డెక్కన్
## ఫైన్ కెమికల్స్ 60 లక్షల ఆర్థిక సహాయం

**- హెూం మంత్రి అనిత సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్కు అందజేసిన డెక్కన్ కెమికల్స్ యాజమాన్యం**



**అక్షరవిజేత,పాయకరావుపేట,**
మండలంలోని కేశవరం వద్ద గల డెక్కన్ ఫైన్ కెమికల్స్ యాజమాన్యం వరద బాధితుల సహాయార్థం 60 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసింది. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో డెక్కన్ కెమికల్స్ యాజమాన్యం తరపున డైరెక్టర్ కనుమూరి వెంకట లక్ష్మీపతి రాజు, ఉపాధ్యక్షులు అంబటి నాగ వీరారెడ్డి శుక్రవారం విజయవాడలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి 60 లక్షలు చెక్కును అందజేశారు. ఈ సంధర్భంగా డైరెక్టర్ కె వి ఎల్ పి రాజు మాట్లాడుతూ... అనకాపల్లి జిల్లా తరపున జిల్లా కలెక్టర్ సహాయ నిధికి ముందుగా 10 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షలు మొత్తంగా 60 లక్షలు రూపాయలు హెూం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశామన్నారు. ఈ సంధర్భంగా వరద బాధితులను ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి 60 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన డెక్కన్ ఫైన్ కెమికల్స్ యాజమాన్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం
# విజయవంతం చేయండి






**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని స్వచ్ఛత హీ సేవ 2024, స్వభావ్ స్వచ్ఛత సంస్కర్ స్వచ్ఛత క్లీన్ ఆంధ్రప్రదేశ్, కార్యక్రమాన్ని రాయదుర్గం పురపాలకసంఘము నందు మునిసిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి నిర్వహించారు. స్వచ్ఛత వివిధ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వచ్ఛత హీ సేవ 2024 పోస్టర్లను మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప ముఖ్య అతిథిగా విచ్చేసి విడుదల చేసారు. ఈనెల 17 నుండి 02.వరకు స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమములో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు వార్డ్ సచివాలయం వారిగా శానిటేషన్ సేక్రేటరిలు డోర్ టు డోర్ అవగాహన కల్పించటం, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించటం హెూం కంపోస్టింగ్ పై అవగాహన కల్పించటం, స్కూల్ లు మరియు కాలేజీ లలో శానిటేషన్ పై అవగాహన కల్పించటం, ఇంటింటి చెత్త సేకరణ పై అవగాహన కల్పించటం, మొక్కలు నాటుట మొదలగు విషయాల పై పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛత హీ సేవ వివిధ కార్యక్రమములు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ రవీంద్ర యాదవ్ వార్డు కౌన్సిలర్లు లావణ్య , శారద కో ఆప్షన్ మెంబెర్ నజీర్ వార్డు ఇన్చార్జు పోరాళ్ళు శివ పురుషోత్తం మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి సిపిఎం తీరని లోటు

**- నివాళులర్పించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు:- బి. మల్లికార్జున్**

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం సిపిఎం పార్టీకి వాముపక్ష లౌకిక ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున పేర్కొన్నారు సీతారాం ఏచూరి మరణ వార్తతో పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయని పేర్కొన్నారు తెలుగు గడ్డమీద పుట్టిన కమ్యూనిస్టు మేధావి ఏచూరి 50 సంవత్సరాల పైగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలకు దేశవ్యాప్తంగా నాయకత్వం వహించారు ఎమర్జెన్సీ కాలంలో నియంత్రత్వానికి వ్యతిరేకంగా



ప్రజాస్వామ్య హక్కుల కోసం జేఎన్యు విద్యార్థి నాయకుడిగా పోరాటాలు చేశారని పేర్కొన్నారు దేశవ్యాప్తంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా వాము పక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయడంలో ఏచూరి కీలక పాత్ర నిర్వహించారని సిపిఎం పేర్కొన్నది భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు ఉద్యమం తోటి ఏచూరి కి మంచి సంబంధాలు ఉన్నాయని సిపిఎం అభ్యర్థులుగా పోటీ చేసిన కుంజా బుజ్జి సున్నం రాజయ్య మీడియం బాబురావు గెలుపు కోసం పలు సందర్భాల్లో సీతారామ్ ఏచూరి భద్రాచలం నియోజకవర్గం లో పర్యటించారని గుర్తు చేశారు సిపిఎం డివిజన్ కార్యాలయం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారని ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అరకు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం పాత భద్రాచలం నియోజకవర్గం లో భాగంగా ఉన్న కూనవరం మండలంలో బహిరంగ సభలో ప్రసంగించారు భావజాలంపై పదునైన దాడి చేసిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అని కొనియాడారు ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందారని వర్తమాన రాజకీయాలు జాతీయ అంతర్జాతీయ రాజకీయాలపై అపారమైన అవగాహన కలిగిన గొప్ప రాజకీయవేత్త ఏచూరి మరణం భారతదేశ ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా సైతాన్తిక పోరాటాన్ని నిర్వహిస్తూ వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత కోసం కృషి చేయడమే సీతారాం ఏచూరి కి చివరకిచ్చే నివాళులు సిపిఎం నాయకులు అర్పించారు రాయదుర్గం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజు తిమ్మరాజు కృష్ణా నాయక్ హనుమంతు రమేష్ అంజి నాగ ఆంజనేయులు మరియు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శివ తదితరులు పాల్గొన్నారు

# గొర్రెలు, మేకలు మృతి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం మండలంలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో విష పదార్థం తిని 13 గొర్రెలు, మేకలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన వడ్డే పూజారి తన మేకలు, గొర్రెలను శుక్రవారం మేపుకోసం తీసుకెళ్లి తిరిగి సాయంత్రం గొర్రెల దొడ్డిలో వదిలాడు. మందలో గొర్రెలు, మేకలు ఒక్కొక్కటిగా చనిపోయాయి. మెత్తం 13 జీవాలు మృతి చెందాయని బాదిత గొర్రెల కాపరి ఆవేదన వ్యక్తం చేశారు.



# చదువుతోపాటుగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి ఎంపీపీ కేవీకే దుర్గారావు

## దేవరపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 బాల,బాలికల మండల స్థాయి క్రీడ ఎంపిక పోటీలను నిర్వహించారు ఈ పోటీలను ఎంపీపీ కేవీకే దుర్గారావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ. మండల స్థాయిలో మంచి ప్రతి కనబరిచి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయికి ఎదిగి తాము చదువుచున్న పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో రాణించడం వల్ల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని. విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పి స్వర్ణలత, వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు, తెలుగుదేశం నాయకులు సుంకర దుర్గారావు, ఉప్పులూరి రామారావు, మండల విద్యాశాఖ అధికారి ఎం తిరుమల దాసు, ఆర్ఎస్ఎస్వి అప్పారావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి శ్రీలక్ష్మి, రామన్నపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పేరం రవీంద్రనాథ్, ఫిజికల్ డైరెక్టర్లు ఓరుగంటి నాగరాజు, రామకృష్ణంరాజు, ఆచంట వెంకటేశ్వరరావు, తలారి సరస్వతి, పి ఈ టీలు, లక్ష్మణ్, రామారావు. దేవరపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# పోతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు

**అక్షర విజేత, దేవరపల్లి**

గోపాలపురం నియోజవర్గం నల్లజర్ల మండలంపోతవరం గ్రామంలో జడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారని ఎన్ఎం.ధనలక్ష్మి తెలియజేసారు.. ముఖ్యం గా 6 వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న సుమారు 600 మంది విద్యార్థులకు ఈ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ధనలక్ష్మి పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది లక్ష్మి,ప్రమీల,పాఠశాలప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు..



## పాల ఉత్పత్తిదారులు దాతృత్వం...

# విజయ డెయిరీ కి 10 లక్షల విరాళం

## వివరాలు అందించిన జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం

**అక్షర విజేత, దేవరపల్లి**

కృష్ణ మిల్క్ యూనియన్ (విజయ డెయిరీ) కు బుడమేరు వాగు వల్ల ముంపుకు గురై 70 కోట్లు నష్టం జరిగిందని ఇప్పటివరకు

తమను ఆదరించిన విజయ డెయిరీని ఆదుకునేందుకు జిల్లాలోని పాల ఉత్పత్తిదారుల 10 లక్షల విరాళం ప్రకటించినట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ అధ్యక్షులు గంటా నాగేశ్వరరావు అన్నారు ... ఈ మేరకు నల్లజర్ల లోని యూనియన్ కార్యాలయంలో.. ఆయన మాట్లాడుతూ విజయ డెయిరీ ద్వారా రైతులకు ప్రతి నాలుగు నెలలకు బోనస్ పంపిణీ, వెటర్నరీ సర్వీస్, ఇన్సూరెన్స్ సెమాన్ సర్వీస్, కల్యాణమస్తు, క్షిర బంధు వంటి పథకాలు ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. ప్రతినెల జిల్లాలో 50వేల లీటర్ల పాలు సేకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసుళ్లకుంట, పు లల్లపాడు, నల్లజర్ల పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు నందమూరి రామకృష్ణ,




# ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులుకు సన్మాన కార్యక్రమం

**అక్షర విజేత ,గోకవరం.**మండల కేంద్రమైన గోకవరం ఎస్వీఆర్ పంక్షన్ హాల్ నందు గోకవరం మండలంలోని ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో యూటీఎఫ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోకవరం మెయిన్ స్కూల్లో ప్రధాన ఉపాద్యాయులుగా పనిచేస్తూ బి.శ్రీనివాసరావు,మల్లవరం హైస్కూలులో ప్రధాన ఉపాద్యాయులుగా పనిచేస్తున్న ఎస్. వి.వి సత్యనారాయణ,వెదురుపాక ఎంపియుపి పాఠశాల ప్రధాన ఉపాద్యాయులుగా పనిచేస్తున్న ఎ.జ్యోగిరాజు ఉపాద్యాయులు ఉత్తమ ఉపాద్యాయులు ఎంపిక కావడంతో వారిదంపతులకు, ఇటీవల5గురు రిటైర్డ్ ఉపాద్యాయులుకి ఘనంగాసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,ఉపాద్యాయులు మాట్లాడుతూ విద్యార్థులును తీర్చిదిద్ధి,భావితరాలకు బాటలు వేసే గురువులుగా సమాజంలో మంచి పౌరులుగా,దేశ నాయకులుగా తీర్చిదిద్ద గలవారు గురువులు ఉపాద్యాయులేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దాసరి తమ్మన్నదొర,వరసాల ప్రసాద్,దాసరి చినబాబు,సుంకర రమణ,బత్తుల సత్తిబాబు,మడికి మైనరబాబు,పులపర్తి బుజ్జి,ఇనకోటి బాపన్న దొర,రిటైర్డ్ ఉపాద్యాయులు,వెంకటేశ్వరరావు,వెంకటరమణ,యూటీఎఫ్ నాయకులు హరినాద్,త్రిమూర్తులు,సాయిబాబు,శ్రీనివాస్, నాగభూషణం, కుమార్,పాల్,ప్రేమ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ వరదబాధితులకు ఆరు టన్నుల బియ్యం పంపిణీ చేసిన నల్లజర్ల మండల జనసేన నాయకులు



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం జనసేన నాయకులు ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అండగా ఒడగా ఉంటామంటూ మండలంలోని పలు గ్రామాలలో బియ్యం సేకరణ చేసి వరద బాధితులకు నేడు ఆరు టన్నుల బియ్యం పంపించినట్లు కవులూరు సత్తిబాబు తెలిపారు . తమ నియోజకవర్గ జనసేన నాయకులు డి. సువర్ణ రాజు పిలుపు తో చోడసాని బాపిరాజు ఆధ్వర్యంలో ఈ బియ్యన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు...

# ముంపు ప్రాంతాల్లో పనులు చేయడానికి నిధులు మంజూరు చేయండి

## జిల్లా కలెక్టర్ ను కోరిన కొవ్వూరు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతిని మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేటివ్ ని కలిసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , కొవ్వూరు ఎంపీపీ కాకర్ల నారాయుడు. సందర్భంగా వారికి ఇటీవల భారీ వర్షాలకు మద్దూరు లంక గ్రామం.ముంపుకు గురైందని. గురిఅయిన ప్రాంతంలో కాంక్రీటు పనులు చేయుటకు నిధులు మంజూరు చేయాలని ప్రపోజల్ ఇవ్వడం జరిగింది మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత ఇసుక పాలసీని త్వరిత గతిన ప్రజలకు అందుబాటులో అమలయ్యేలా చూడాలని కోరారు.






# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో శ్రీశైల మహాక్షేత్రానికి స్థానం



**అక్షరవిజేత, శ్రీశైలం :**
లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాబితాలో శ్రీశైల మహాక్షేత్రానికి స్థానం కల్పించబడింది శుక్రవారం పరిపాలన కార్యాలయ సమావేశ మందిరంలో ఆ సంస్థ దక్షిణభారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజర్ సంబంధిత ధృవీకరణ పత్రాన్ని దేవస్థానానికి అందజేశారు. శ్రీశైలక్షేత్ర ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, ప్రధానాలయ విస్తీర్ణం, ప్రధానాలయం చుట్టు గల అరుదైన శిల్పప్రాకారం, క్షేత్రంలోని ప్రాచీన కట్టడాలు మొదలైన అంశాల ఆధారంగా శ్రీశైల ఆలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో చేర్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే. బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో శ్రీశైలక్షేత్రానికి చోటు లభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతల కారణంగా లండన్ వరల్డ్ రికార్డ్సు జాబితాలో ఆ సంస్థవారు శ్రీశైలాన్ని చేర్చినట్లుగా తెలుస్తోందన్నారు. ఈ




కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారిడి. పెద్దిరాజు,పలువురు దేవస్థానం యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ని కలిసిన పోలవరం కన్వీనర్ - బొరగంద

## నియోజకవర్గ సమస్యల పై ఎంపీకి వినతి

**అక్షర విజేత / బుట్టాయిగూడెం .**
ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ ను పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యలగూడెం మండల పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి , చదువుకోవడం భారం కావడంతో చదువును మధ్యలో మానేసి , నిరుద్యోగులుగా ఉంటున్నారనీ , వారికి డిగ్రీ కళాశాలను మండల ప్రాంతంలో ఏర్పాటు చేయగలిగితే అందరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆకాంక్షించారు. వెంటనే డిగ్రీ కాలేజ్ ను కొయ్యలగూడెం మండలానికి మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు జంగారెడ్డిగూడెం నుండి అగ్నిమాపక వాహనం వచ్చే సమయానికి జరగవలసిన నష్టం అంతా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిమాపక కేంద్రం అందుబాటులో ఉన్నట్లయితే కొంతమేర ఆస్తి నష్టాన్ని నివారించవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ రెండు అంశాలు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా కొన్ని అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది . ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తానని, సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మంత్రివర్యులు లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.ఎంపీ పై బొరగం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బర చిన్నరాజు పాల్గొన్నారు.





# సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ






**అక్షర విజేత, దేవరపల్లి**
పీడిత ప్రజల పక్షాన నిరంతర ఉద్యమాలు నిర్వహించటమే సీతారాం ఏచూరి కి ఘన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకుడు ఉండవల్లి కృష్ణారావు అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ అధ్యక్షతన దేవరపల్లి మండలం దేవరపల్లి కడియాలమ్మ గుడి వద్ద సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఉండవల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం కేవలం వామపక్షాలకి కాక నేడున్న పరిస్థితుల్లో భారతదేశానికి కూడా తీరని లోటుని అన్నారు కాంగ్రెస్ నాయకులు వెలగా రామకృష్ణ మాట్లాడుతూరాజకీయ పార్టీలకతీతంగా అభిమానించేదగ్గ మేధావి సీతారాం ఏచూరి అని అన్నారు ప్రతిపక్షాల సైతం ప్రసంసించదగ్గ వ్యక్తి ఏచూరి అని అన్నారు ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు ఎస్కే మస్తాన్ ఏ ఎఫ్ టి యు న్యూ నాయకులు కే పెంటయ్య ఐఎఫ్టియు నాయకులు కే నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు చాపల వెంకటేశ్వరరావు రైతు సంఘం నాయకులు పిన్నమనేని సత్యనారాయణ, ఆచంట సుభాష్ చంద్రబోస్, విశ్రాంత ఉపాధ్యాయులు పప్పు రామారావు, మాస్టారు వెలమటి సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు ఎస్ భగత్, నల్లజర్ల శ్రీనివాసు, కే దేవి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం.....శాసన సభ్యురాలు దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**
వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. ఇటీవల సంభవించిన తాండవ నది ఉధృతికి తునిలో నది ఒడ్డున ఉన్న రెల్లి కాలనీ ముంపు బారిన పడింది. సహాయక కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఇవాళ మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు తో కలిసి మరోమారు రెల్లికాలనీని సందర్శించారు. బాధితులను పరామర్శించి ప్రభుత్వం సమకూర్చిన నిత్యావసరాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ రెల్లికాలనీవాసుల వానాకాలం కష్టాలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, టౌన్ టీడీపీ కార్యదర్శి మల్ల గణేష్, బంగారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## వరద బాధితులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం పంపిణీ కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, దేవరపల్లి.**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో తుఫాన్ కారణంగా ముంపునకు గురైన వరద బాధితులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం మొత్తం 17 కుటుంబాలకు ఒక్కొక్కరికి 3 వేలు, 25 కేజీల బియ్యం పాకెట్, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ బంగాళాదుంపలు, ఒక కేజీ ఆయిల్ ప్యాకెట్ అందించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , టుమెన్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు





# కోటనందూరులో న్యూ లైఫ్ హాస్పిటల్ ప్రారంభం








**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, కోట నందూరు మండలం కోటనందూరులో సాయి కాన్వెంట్ ఎదురుగా డాక్టర్ ఎస్ వి వైష్ణవి స్రజన ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ హాస్పిటల్ ను కోటనందూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు వెలగా వెంకట రంగనాయకులు, వెలగా వెంకట కృష్ణారావు, మాజీ సర్పంచులు అంకారెడ్డి సత్యనారాయణ, బోడపాటి సత్యనారాయణ లు అతిధులు గా హాజరయ్యారు. కోటనందూరు మండల కేంద్రమైనప్పటికీ వాణిజ్యపరముగా అభివృద్ధి చెందినా, వైద్య పరముగా వెనుకబడి ఉందని, ఇప్పటివరకు ఆర్ఎంపి డాక్టర్లే ప్రైవేట్ క్లినిక్ లు నడుపుతున్నారు. సరైన వైద్యం చేయించుకోవాలంటే తుని, నర్సీపట్నం వెళ్లాల్సి వస్తుంది. ఇలాంటి తరుణంలో న్యూ లైఫ్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం ఈ హాస్పిటల్లో అర్హత కలిగిన డాక్టర్ అందుబాటులో ఉండడం శుభ పరిణామం. ఈ సందర్భంగా డాక్టర్ వైష్ణవి స్రజన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, ఈ హాస్పిటల్లో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, 24 గంటలు అందుబాటులో ఉండి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని, అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తామని తెలియజేస్తూ ఈ హాస్పిటల్ ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించిన గాడి రాజబాబు కు వచ్చిన అతిథులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అంకారెడ్డి వెంకటేష్, టిడిపి మహిళా నాయకురాలు గంటా అమ్మాజీ, షేక్ మీరాబాయి, పల్లా రామకృష్ణ,పడాల సత్యనారాయణ, కడితి నూకరాజు, పంపన బోయిన ఎర్రయ్య,ఏనుగుపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయంలో సమాచార హక్కు చట్టం డిస్ప్లే బోర్డులు బహిరంగంగా పెట్టాలి

## సమాచార హక్కు సంఘం ఉమ్మడి తూ.గో .జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ.

**అక్షర విజేత, గోకవరం.**
ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ అనుసంధాన సంస్థలు సమాచార హక్కు చట్టం 2005 సంబంధించి ఏ ఏ అధికారులు ఏ ఏ వారాల్లో ఉన్నారో తెలియజేసే పేర్లు వారి ఫోన్ నెంబర్లు సూచిస్తూ ప్రజలకు కనిపించే విధంగా డిస్ప్లే బోర్లు ఏర్పాటు చేయాలని (జై భారత్ జై ఆంధ్ర ) సమాచార సమాచార హక్కు సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోరుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ ఉన్న సమాచార హక్కు చట్టం వివరాలు మరియు వారికి ఉన్న అవగాహనపై ఇంచార్జ్ హెచ్ ఎం జి రాజేశ్వరి దేవి ని అడిగి తెలుసు కున్నారు. అనంతరం సంబంధిత అధికారులు వివరాల తెలిపే బోర్డు గత కొంత కాలంగా ఖాళీగా ఉండడం చూసి సమాచార హక్కు చట్టంపై ఇక్కడ ఏ అధికారిని ఎలా కలవాలి ఎలా దరఖాస్తు చేసు కోవాలి అనే విధానం తెలిపే బోర్డులు ప్రజలకు కనిపించే విధంగా ఉండాలని ఇలా ఖాళీగా ఉంచడం కరెక్ట్ కాదని తక్షణం ఈ బోర్డుపై సంబంధిత శాఖకు సంబంధించి పాఠశాల లో ఉన్న వాళ్ళ పేరు అందరికీ కనిపించేలా బోర్డు రాసి పెట్టాలని సూచించారు. అనంతరం స్థానిక విలేకరులకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రతి కార్యాలయంలోనూ సమాచార హక్కు చట్టం 2005 ను పగడ్బందీగా అమలు చేయాలని ఆయా కార్యాలయాల్లో మరి ముఖ్యంగా దరఖాస్తు ఎలా చేయాలి అనే దానిపై ప్రజలకు అర్థమయ్యేలా సంబంధిత శాఖలు డిస్ప్లే బోర్లు ఏర్పాటు చేయడమే కాకుండా సమాచార హక్కు చట్టంపై



కార్యాలయానికి ఎవరైనా వచ్చిన వారికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చే విధంగా సిబ్బంది పని చేయాలని ఆయన సంబంధిత జిల్లా కార్యాలయాల అధికారులను కోరారు.

# దోపిడీ కేసులో.. ముద్దాయి అరెస్టు

**రూ.2 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలు రికవరీ**

**-పాత్రికేయులకు ముద్దాయిని చూపిస్తున్న సిఐ కృష్ణయ్య యాదవ్**

**-అక్షర విజేత బనగానపల్లె సెప్టెంబర్ 13**
సెప్టెంబర్ ఆరో తేదీన ఉదయం 6 గంటల సమయంలో బనగానపల్లె పట్టణంలోని సప్తగిరి లాడ్జి నిర్వహిస్తూ లాడ్జి పక్కన రూమ్లో ఒంటరిగా నివాసముంటున్న వృద్ధురాలు ఎర్ర గొల్ల పార్వతమ్మ ఒంటరిగా ఉండటం గమనించిన వృద్ధా మహిళను కొట్టి బంగారు చైను ఒక జత కమ్మలు బలవంతంగా గుంజుకొని మోటార్ సైకిల్ పై పారిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు దారి దోపిడీ కేసు నమోదు చేసి ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని తమ టీం తో పాటు జిల్లా అధికారుల టీం ఆధ్వర్యంలో ఈ దినము అనగా



సెప్టెంబర్ 13వ తేదీ బందెల దానమయ్య బంగారు గొలుసు అమ్ముదామని రాఘవేంద్ర రైస్ మిల్ వద్ద ఉండగా బనగానపల్లె టౌన్ సిఐ వారి బృందం ద్వారా కనిపెట్టబడిన ముద్దాయి వద్ద నుండి పంచాయతీ దారుల సమక్షంలో ఒక బంగారు చైను ?1000 మరియు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడమైనది. ముద్దాయిని అరెస్టు చేసి రిమాండుకు పంపడమైనదని సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. ఈ మేరకు బంగారు ఆభరణాలు రికవరీకి కృషిచేసిన సిబ్బందికి రివార్డులు సీఐ కృష్ణయ్య యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆర్ వి సుబ్బయ్య, పీసీలు సుబ్బరామకృష్ణ, ప్రదీప్, ప్రసాద్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యాశాఖ పల్నాడు

## జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో పల్నాడు

**జిల్లా స్థాయి మండల మరియు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల షెడ్యూలను జిల్లా విద్యాశాఖ అధికారి య యమ్.వెంకటేశ్వర్లు విడుదల**

**అక్షర విజేత నర్సరావుపేట**
మండల స్థాయి పోటీలు సెప్టెంబర్ 18 నుండి 21వ తేదీ వరకు నియోజకవర్గస్థాయి పోటీలు సెప్టెంబర్ 23 నుండి 27 వ తేదీ వరకు జరుగుతాయి ఆయా మండల మరియు నియోజకవర్గ కోఆర్డినేటర్లు స్థానిక పరిస్థితుల ను బట్టి పోటీలను నిర్వహించి ఫలితాలను రికార్డ్ చేసి స్థాయి ఎంపికలకు క్రీడాకాలను సిద్ధం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా స్కూల్ నేమ్స్ కార్యదర్శి ఎం సురేష్ కుమార్ మండల మరియు నియోజకవర్గ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.మండల మరియు నియోజకవర్గస్థాయిలో ఖో ఖో , కబడ్డీ ,వాలీబాల్ , అథ్లెటిక్స్, చదరంగం ,యోగ ,బ్యాడ్మింటన్ ,క్రీడలు జరుగుతాయి అని మిగిలిన క్రీడాంశాలుజిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారుఅర్హతలు : అండర్14 విభాగంలో 1-1-2011 తర్వాత జన్మించిన వారు.అండర్ 17 విభాగంలో 1-1-2008 తర్వాత చేయించినవారు జన్మించిన వారు విద్యార్థులకు మధ్యాహ్నము భోజన సదుపాయము అందుబాటులో ఉంటుంది విద్యార్థుల అర్హతకు సంబంధించిన పత్రాలను ఎంపికకు హాజరు గు వారు పత్రాలను ఎంపికలకు హాజరుగువారు తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు పల్నాడు జిల్లా కార్యదర్శి యన్ సురేష్ కుమార్ .

# ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభను జయప్రదం చేయండి

**- కళ్యాణ్ దుర్గం 19 20 తేదీలలో**

**- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి. మాట్లాడుతూ**

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలో ఏపీఎన్జీవో భవనం లో నియోజకవర్గ నిర్మాణ మహాసభ ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన మహాసభ నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు కొట్రెస్ పాల్గొన్నారుద.





# వరద బాధితులకు చేయూత



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం మండలంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు వరద బాధితుల సహాయార్థం బియ్యం ఏఐఎస్ఎఫ్ సీపీఐ, ఏఐవైఫ్ జిల్లా కమిటీకి అందజేశారు. తాము ఇచ్చిన 100 కేజీల బియ్యం 8 ప్యాకెట్లు బట్టలను విజయవాడ వరద బాధితులకు అందజేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ ఏఐఎస్ఎఫ్ రాయదుర్గం తాలూకా కార్యదర్శి అంజిసీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యులు తిప్పేస్వామి నర్సింహులు. ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్ ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపా అధ్యక్షులు సుదీప్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదంలో అలముకున్న... ఘోర విషాదం

మొగిలి ఘాటు వద్ద రెండు లారీలు, ఒక బస్సు, ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైన వైనం..!

- ఆర్టీసీ బస్సు టైరు పేరడంతో ఘోర ప్రమాదం జరిగినట్లుగా స్థానికుల ఆరోపణలు...!

- 33 మందికి గాయాలు , ఏడుగురు మృతి , 25 మందికి తప్పిన ప్రాణాపాయం , ఎనిమిది మంది పరిస్థితి విషమం

- పలమనేరు, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించిన సిబ్బంది

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు పలువురు ఉన్నతాధికారులు

- మృతుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం ప్రకటించిన ప్రభుత్వం, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలంటూ ఆదేశాలు ఇచ్చిన మంత్రులు

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో**

తిరుమల దర్శనార్థం విచ్చేసి స్వస్థలలకు తిరుగు ప్రయాణమైన పలువురు భక్తులు ప్రయాణికులు, అనుకోని సంఘటన నేపథ్యంలో ప్రమాద బారిన పడ్డారు. మొగిలి రాక్షసి ఇప్పటికే వందల సంఖ్యలో ప్రజలను పొట్టన పెట్టుకుంది .. ఇదే కోణంలో మరో ఘోర ప్రమాదం శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు తిరుపతి నుంచి బెంగళూరుకు వెళుతున్న అలిపిరి ఆర్టీసీ డిపో బస్సు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి ఘాటు వద్దకు రాగానే వెనుక నుంచి లారీ ఢీకొన్న సంఘటనలో ఎదురుగా వెళ్తున్న మరో లారీ ద్విచక్ర వాహనదారుని సైతం బస్సు వేగంగా ఢీకొట్టింది. దీంతో భారీగా అక్కడకక్కడే ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న డ్రైవరు, ప్రయాణికులు , లారీలో ఉన్న వ్యక్తులు, ద్విచక్ర వాహనంపై పలమనేరుకు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. దాదాపు 35 మంది పైగా తీవ్ర గాయాలైన నేపథ్యంలో... సంఘటన స్థలానికి హుటాహుటిన పోలీసు, వైద్య సిబ్బంది 108 వాహనాలు చేరుకున్నాయి. దగ్గరలోని పలమనేరు ఏరియా ఆసుపత్రికి, బంగారుపాలెం ఆసుపత్రికి హుటాహుటిగా చేరవేశారు. ఈ నేపథ్యంలో 33 మందికి తీవ్ర గాయాలుగా ఎనిమిది మంది అక్కడికక్కడే మృతి చెందారు. 25 మందికి ప్రాణాపాయం తప్పింది. ఏడుగురు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. కొందరుని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ప్రాంతంలో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా నేపథ్యంలో వెంటనే రహదారుల శాఖ అధికారులు పొరపాటున సరిచేసి రహదారిపై మార్పులు చేయాలని జిల్లా కలెక్టర్ సైతం వారిని ఆదేశించారు. ఈ విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు పలువురు జిల్లా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ధైర్యం చెప్పారు. పలమనేరు ఏరియా ఆసుపత్రిని పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.







## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ..సీఎం క్షతగాత్రులకు ఎక్స్గ్రేషియా

చిత్తూరు జిల్లా మొగిలి ఘాటు వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా అందిస్తున్నట్లు తెలియజేశారు. మరోవైపు క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించి నట్లు తెలియజేశారు.

## పాఠశాల విద్యాశాఖ పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా స్థాయి మండల మరియు నియోజకవర్గస్థాయిద క్రీడా పోటీల షెడ్యూలను జిల్లా విద్యాశాఖ అధికారి యమ్.వెంకటేశ్వర్లు విడుదల

**అక్షర విజేత నర్సరావుపేట**

మండల స్థాయి పోటీలు సెప్టెంబర్ 18 నుండి 21వ తేదీ వరకు నియోజకవర్గస్థాయి పోటీలు సెప్టెంబర్ 23 నుండి 27 వ తేదీ వరకు జరుగుతాయి ఆయా మండల మరియు నియోజకవర్గ కోఆర్డినేటర్లు స్థానిక పరిస్థితుల ను బట్టి పోటీలను నిర్వహించి ఫలితాలను రికార్డ్ చేసి స్థాయి ఎంపికలకు క్రీడాకాలను సిద్ధం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం సురేష్ కుమార్ మండల మరియు నియోజకవర్గ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు





మండల మరియు నియోజకవర్గస్థాయిలో ఖో ఖో , కబడ్డీ ,వాలీబాల్ , అథ్లెటిక్స్, చదరంగం ,యోగ ,బ్యాడ్మింటన్ ,క్రీడలు జరుగుతాయి అని మిగిలిన క్రీడాంశాలుజిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారు అర్హతలు : అండర్14 విభాగంలో 1-1-2011 తర్వాత జన్మించిన వారు అండర్ 17 విభాగంలో 1-1-2008 తర్వాత చేయించినవారు జన్మించిన వారు విద్యార్థులకు మధ్యాహ్నము భోజన సదుపాయము అందుబాటులో ఉంటుంది విద్యార్థుల అర్హతకు సంబంధించిన పత్రాలను ఎంపికకు హాజరు గు వారు పత్రాలను ఎంపికలకు హాజరుగువారు తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు పల్నాడు జిల్లా కార్యదర్శి యన్ సురేష్ కుమార్.

## కూటమి దృఢత్వంతో చిర్రి రాకతో నియోజకవర్గనికి మహర్ధశ

**అక్షర విజేత కొయ్యలగూడెం** :గత ప్రభుత్వ హయమంలో పోలవరం నియోజక వర్గం లో ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి పనులు పూర్తిగా కుంటూ పడ్డాయి. ఇటీవల ఏర్పడిన కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజక వర్గానికి అభివృద్ధి మహర్ధశ పట్టానుంది. దీనిలో భాగంగా జాతీయ ప్రాజెక్టు పోలవరానికి కానీ, నియోజక వర్గంలోని గ్రామాలకు కానీ, స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిరంకుశ పనితీరు వల్ల పోలవరం నియోజక వర్గానికి మహర్ధశ పట్టానుంది అని ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా కుక్కునూరు , వేలేరుపాడు, మండలాల్లో వరద ముంపు బాధిత కుటుంబాలను, సురక్షిత ప్రాంతాలకి తరలించడం దగ్గర నుండి వారికీ ఆహార పంపిణీ, కూరగాయలు పంపిణీ,గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయం,ఇలా ఏ లోటు లేకుండా వారిని తన సొంత కుటుంబ సభ్యులుగా చూడటంలో ఎమ్మెల్యే చిర్రి ఔదార్యానికి సలాం కొడుతున్న ప్రజలు, ఈ ధోరణి లోనే నియోజకవర్గంలోని గ్రామాలలో కొదువుగా ఉన్న సిసి రోడ్ల నిర్మాణలకు శ్రీకారం చూడుతున్నారు. ఈ క్రమంలో కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ప్రతి నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీని అభివృద్ధి చేసి చూపిస్తామని చిర్రి అంటున్నారు. ఈ కార్యక్రమంలోజనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరటం సాయి, జిల్లా కార్యదర్శి గద్దమాణుగు రవికుమార్,కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి , తెలుగుదేశం మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ , మద్దు తేజ , కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ , జేష్ట రామకృష్ణ , పారేపల్లి రామారావు , సరిపల్లి సర్పంచ్ గోపి, మండల కమిటీ నాయకులు,కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు..




# తుంగభద్ర కాలువపై కూలిన వంతెన.తప్పిన ప్రమాదం

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలంలోని మాల్యం నాగేపల్లి గ్రామాల మధ్య తుంగభద్ర ఎగువ కాలువపై ఉన్న వంతెన కుప్పకూలింది. ఆ సమయంలో అటుగా ఏ వాహనం వెళ్లకపోవడంతో ప్రమాదం తప్పింది శుక్రవారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. వంతెన కూలే దశకు చేరుకున్నా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడతోనే కుప్పకూలిందన్నారు. వంతెన కూలడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.కనేకల్ హెచ్ ఎల్ సి సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 7 వంతెనలు కుప్పకూలిపోగా, మరికొన్ని శిథిలావస్థలో కూలిపోవడానికి సిద్ధంగా ఉండటంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు హెూన్నూర్, మీన హళ్లి, నాగేపల్లి, కనేకల్ చెరువు వద్ద గల అవుట్ఫాల్ రెగ్యులేటర్, మల్లికేతి వంతెనలు కూలిపోయినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వైకాపా ప్రభుత్వం హెచ్.ఎల్.సిని నిర్లక్ష్యం చేయడంతో వంతెనలు కూలిపోయినట్లు ఆరోపిస్తున్నారు.ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో హెచ్ ఎల్ సి ఆధునీకరణ పనులకు ఒక పైసా నిధులు విడుదల చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని ఆయకట్టు రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



# సిపిఎం నేత ఏచూరి సంతాప సభ

**అక్షర విజేత: చింతలపూడి**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సెప్టెంబర్ 12న ఢిల్లీలోనిఎయిమ్స్ లో మృతి చెందడం బాధాకరం .ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించడానికి చింతలపూడి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం వద్ద సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సభకు అధ్యక్షులుగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ . సూర్యకుమార్ అధ్యక్షత వహించారు.ఈ సంతాప సభలో వామపక్ష నాయకులు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కే .గురవయ్య,రైతు సంఘం జిల్లా ప్రెసిడెంట్ పి.సోమశేఖర్ ,చింతలపూడి మాజీ గ్రామ సర్పంచ్ ,తెలుగుదేశం నాయకులు చిట్లూరి ధర్మరాజు , పట్టణ పెద్దలు గుడిమెట్ల శ్రీరాములు ,జనసేన నాయకులు ఆర్నేపల్లి అప్పారావు ,వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ నాయకులు ముళ్ళగిరి ఇమ్మానియేలు ,సిపిఎం పార్టీ మండల కన్వీనర్ రామి శెట్టి సత్యనారాయణ ,సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు నత్త వెంకటేశ్వర్లు , బాలరాజు ,ఏఐటియుసి జిల్లా నాయకులు తుర్లపాటి బాబు లు సీతారామ్ ఏచూరి మరణం భారతదేశానికి , వామపక్ష ఉద్యమానికి తీరని లోటని తమ సంతాపం తెలిపారు.





# భక్తులకు కనక దుర్గమ్మ వారి తీర్థ ప్రసాదాలు పంపిణి

## విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు.

**అక్షర విజేత ,గోకవరం.**

గత కొన్నేళ్ళుగా ప్రతి శుక్రవారం స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో 50 కేజీల పులిహెూర, డ్రైవర్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం, అలాగే గాదేలపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, మరియు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో పులిహెూర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం భక్తులకు వితరణ చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం ఈ కార్యక్రమాలు జరుపుతూనే ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, దేవిచౌక్ సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీలోకి భారీ చేరికలు

**అక్షర విజేత, దేవరపల్లి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కూటమి అధికారం వచ్చిన తొలిసారి జనసేన పార్టీలోకి దెందులూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో జనసేన పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కో టికలపూడి గోవిందరావు మాట్లాడుతూ. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు. సేవా కార్యక్రమాలు సిద్ధాంతాలు కారణంగా జనసేన పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. జనసేన పార్టీలో ప్రతి నాయకుడుకు కార్యకర్తలకు మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధినేత కే పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమానికి ఘంటసాల వెంకటలక్ష్మి ఆహ్వానం మేరకు విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ,జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్ ,జనసేన పార్టీ ,నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ , ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ,ఏలూరు జనసేనఇంచార్జిరెడ్డిఅప్పలనాయుడు చింతలపూడి జనసేన ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య , గోపాలపురం జనసేన ఇంచార్జ్ .డి.సువర్ణ రాజు ,గన్నవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు వచ్చిన ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.





# పామాయిల్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందండి......

## శాసన సభ్యురాలు దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**

ప్రభుత్వప్రోత్సాహకాలుజిదఅందిపుచ్చుకుని అధికాదాయం ఇచ్చే పామాయిల్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని తుని ఎమ్మెల్యే యనమల దివ్య కోరారు.ఉద్యాన శాఖ,పతాంజలి ఫుడ్స్ సంస్థ సంయుక్తంగా రెండు నెలల పాటు ఆయిల్ పామ్ మహెూత్సవాలను నిర్వహిస్తుంది.ఇందులో భాగంగా తుని మండలం డి.పోలవరంలో ఆయిల్ ఫామ్ మహెూత్సవంలోభాగంగా నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను యనమల దివ్య ఉచితంగా పంపిణీ చేసారు. ఈసందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు లాభసాటిగా ఉంటుందన్నారు .తాండవ షుగర్స్ మాజీ చైర్మెన్ సుర్ల లోవరాజు మాట్లాడుతూ గతంలో ఆయిల్ ఫామ్ ధరలకు ఇప్పటి ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున రైతులు అనాసక్తి చూపుతున్నారని ధరలను పెంచి రైతులను ప్రోత్సహించాలని కోరారు.ఈకార్యక్రమంలో మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి మాజీ ఎంపీపీ అంకంరెడ్డి నానబ్బాయి, అంకంరెడ్డి రమేష్,పలకా సోమేశ్వర రావు ఉద్యాన శాఖ అధికారులు మల్లిఖార్జునరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# రక్షిత మంచినీటి నిర్మాణానికి భూమి పూజ........

## శాసనసభ్యురాలు దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**

ప్రజా అవసరాలకు అనుగుణంగా తుని నియోజవర్గంలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి.పథకమేదయినా నిధులు రాబట్టడంలో ఎమ్మెల్యే యనమల దివ్య సఫలీకృతులవుతున్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేసిన ఎమ్మెల్యే ఆదిశగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు.ఇందులో భాగంగా తొండంగి మండలం గోపాలపట్నానికి రక్షిత మంచినీటి పథకానికి మంజూరు చేయించారు ఈపథకానికి ఇవాళ ఎమ్మెల్యే దివ్య సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి భూమి పూజ చేసారు .అంతకు ముందు ఎమ్మెల్యే యనమల దివ్య కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.మండల టీడీపీ అద్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా మత్స్య కార సంఘం అద్యక్షుడు కోడా వెంకటరమణ,కొయ్యా కేశవ్ తో పాటు గోపాలపట్నం నాయకులు ఎడ్ల సూరిబాబు పాల్గొన్నారు



# విశ్వేశ్వరయ్య, కాటన్ మహనీయుల కృషి ఫలితమే ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి...

**అక్షరవిజేత,భీమవరం :**
మోక్షగుండం విశ్వేశ్వరయ్య ,సర్ ఆర్థర్ కాటన్ వంటి ఆదర్శనీయమైన ఇంజనీర్లు కనీస వసతులు లేని రోజుల్లో ప్రాజెక్టుల నిర్మించి భారతదేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దారని ప్రముఖ సివిల్ ఇంజనీర్, పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె బాలకృష్ణ మూర్తి పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే నిర్వహించారు. సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) భీమవరం లోకల్ చాప్టర్, ఐఈఐ విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏ సి ఎస్ వి ప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి హాజరైన ఇంజనీరింగ్ నిపుణులు ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పోలవరం ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం జరుగుతున్న పోలవరం ప్రాజెక్ట్ గోదావరి డెల్టా ప్రాంతాల రైతులకు వరప్రసాదం అని ఆయన పేర్కొన్నారు. కాటన్ బ్యారేజీ నుండి కేవలం మూడు టీఎంసీలు నీరు మాత్రమే ఖరీఫ్ ప్రారంభంలో లభ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయితే సుమారు 80 టీఎంసీల నీరు ఖరీఫ్ సమయంలో అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ సివిల్ ఇంజనీర్లు నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , జనరేటి వ్ ఏఐ వంటి టెక్నాలజీలను ఉపయోగించి త్వరితగతిన నూతన కట్టడాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏ దేశమైనా ప్రగతి సాధించా లంటే ఆ దేశ ఇంజనీర్ల యొక్క శ్రమశక్తి పైనే ఆధారపడి ఉంటుందని నొక్కి చెప్పారు. భవిష్యత్తు అంతా కోర్ గ్రూప్ ఇంజనీర్లదేనని ఆయన సివిల్ ఇంజనీర్లకు భరోసా ఇచ్చారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అనేక ప్రాజెక్టుల నిర్మాణాల్లో తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత






స్థానాల్లో ఉండి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఆదర్శవంతమైన కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఐ ఈ ఐ భీమవరం లోకల్ చాప్టర్ చైర్ పర్సన్ డాక్టర్ కె సురేష్ బాబు, హానరరీ కార్యదర్శి డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇంజనీర్స్ డే ని పురస్క రించుకొని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే బాలకృష్ణ మూర్తిని ఘనంగా సత్కరించారు.

# ఏపీ బహుజన జేఏసీ ఆధ్వర్యంలో వరద బాధితులకు వంట పాత్రలు పంపిణీ






**అక్షరవిజేత,భీమవరం:**
పచ్చిమగోదావరి జిల్లా భీమవరం ఏపీ బహుజన జేఏసీ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా కంకిపాడు మండలం తెన్నేరు, మంతెనమరియు ఉప్పలూరు ఏరియాలోవరద బాధితుల కు వంట పాత్రలు పంపిణీ చేయడానికి బయలుదేరుతున్నామని ఈ సంస్థ ఫౌండర్ మరియు కన్వీనర్ తాళ్లూరు మధు తెలియజేసినారు కార్యక్ర మంలో ఏపీ బహుజన గౌరవాధ్యక్షులు కాటన్ స్టాన్లీ రాజు మరియుముఖ్య సలహాదారులు బిరుదుగడ్డ గంగాధర్ నీలి జెండా ఊపి యాత్ర ప్రారంభించినారు ఈ కార్యక్రమం లొ వైస్ ప్రెసిడెంట్ బిరుదు గడ్డ రమేష్ బాబు ముఖ్య సలహా పిల్లా శ్రీను లీగల్ అడ్వైజర్ బడుగు అశోక్ బాబు బాబు మానిటరింగ్ మహిళా అధ్యక్షురాలు పాలవెల్లి మంగ కోఆర్డినేటర్ మహిళ గరికిముక్కు మేరీ అలీషా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిగురుపాటి రాహేలు కాళ్ళ మండలం కన్వీనర్ బోడిగడ్డ యెహోషువ, ముత్యం కిషోర్ పుచ్చకాయల నారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏచూరి మరణం పీడిత ప్రజలకు తీరని లోటు

**అక్షరవిజేత,భీమవరం:**
ప్రజా ఉద్యమాల రథసారథి, సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారామ్ ఏచూరి మరణం పీడిత ప్రజలకు తీరనిలోటని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంకెం సీతా రామ్ అన్నారు. భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతా రామ్ ఏచూరి మృతికి సంతాపం తెలియజేస్తూ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతా రామ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉద్యమాల రథసారథిగా గుర్తింపు తెచ్చుకున్న ఏచూరి తుది శ్వాస విడిచే వరకు పీడిత ప్రజల పార్టీ సిపిఎం రథసా రథిగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో భీమవరం నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతారామ్, మద్దాల సాయికుమార్, బోనం.రవి కుమార్, ఏ.వి .రామరాజు వీర వాసరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడపాటి సాగర్ గంజాల సుబ్రమణ్యం, కొల్లి సత్య శ్రీనివాస్, మహమ్మద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు

**రామసముద్రం సెప్టెంబర్ 13 అక్షర విజేత.**
రామసముద్రం మండల కేంద్రంలోని కోట వీధి, గజ్జలవారిపల్లె మరియు పలు గ్రామాలలో శుక్రవారం అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం జరిగింది,యువకులు ఎంతో సంతోషంగా రంగులు చల్లుకొని విఘ్నేశ్వర్లను ఊరేగింపు చేశారు,అంబేద్కర్ సర్కిల్ నందు బాణా సంచాలు కాల్చి బళ్లారి డ్రమ్స్ వాయిధ్యాలు మధ్యయువకులు డాన్స్ వేసుకొని మహా గణపతి స్వామిని ఊరేగింపు చేశారు, మహిళలు రంగులు చల్లుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో చెరువులో ఘనంగా స్వామివార్లను నిమర్జనం నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్నా కోటవీధి, గజ్జలవారిపల్లె పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.నిమర్జనం లో పాల్గొన్నాభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# నూతన ఎస్ఐ ను మర్యాదపూర్వక కలిసిన రామసముద్రం టిడిపి నాయకులు....

**రామ సముద్రం సెప్టెంబర్ 13 రాయల్ జర్నలిజం.**
రామసముద్రం మండల కేంద్రంలో పోలీస్ స్టాండ్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్యను శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు టిడిపి నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో శాంతిభద్రతల పెద్దపీట వేయాలని తెలిపారు. ఎస్సై కు గజమాల దుశ్యాలతో ఘనంగా సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, టిడిపి నాయకులు ప్రదీప్ గౌడ్, బద్రీనాథ్,రమేష్, మాజీ జెడ్పిటిసిలు ముని వెంకటస్వామి,శివశంకర్,మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప, సుబ్బు,శివకుమార్, డాక్టర్గణేష్,జావిద్ భాష, ఆంజప్ప,దినేష్,శీన, నారాయణస్వామి,గంగప్ప మేస్త్రి రామచంద్రప్ప,అన్సర్ బాష,జయరాజు, రామాంజులు, మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్, జన, శంకర్ రెడ్డి, రెడ్డప్ప,ఐ టి డి పి నాయకులు అశోక్ కుమార్,సుబ్బు,మహమ్మద్ భాష, షాను, శివా,నంద, పవన్ హరి తదితరులు పాల్గొన్నారు.

